క్లుప్తంగా

'జగనన్న ఆణిముత్యాలు'కు ఎంపిక



దేవి పూజిత స్రవంతి

ఉరవకొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'జగనన్న ఆణిముత్యాలు'కు ఉరవకొండ నియోజకవర్గం నుంచి ముగ్గురు విద్యార్థినిలు ఎంపికయ్యారు. మంగళవారం ఉరవకొండ ప్రభుత్వ ఇంటర్ బాలుర, బాలికల కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.మమత వివరాలు వెల్లడించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉరవకొండ ప్రభుత్వ ఇంటర్ కళాశాలకు చెందిన విద్యార్థినులు ముగ్గురు ఎంపికయ్యారన్నారు. బైపీసీ విద్యార్థిని దేవి 975 ఎంపీసీ విద్యార్థిని పూజిత 910 హెచ్ఈసీ విద్యార్థిని స్రవంతి 770 మార్కులు సాధించారు. వీరికి ఈనెల 25న కలెక్టర్ చేతుల మీదుగా రూ.15 వేల చొప్పున నగదు పురస్కారం అందనుంది.

స్నేహపూర్వకంగా జీవించాలి

కళ్యాణదుర్గం: ప్రతి ఒక్కరూ స్నేహ పూర్వకంగా జీవించాలని, కులమతాలు, రాజకీయాలకు అతీతంగా సోదర భావంతో మెలగాలని కళ్యాణదుర్గం పట్టణ సీఐ తేజమూర్తి సూచించారు. సోమవారం రాత్రి కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లులో పట్టణ సీఐ తేజమూర్తి తన సిబ్బందితో కలిసి పల్లె నిద్ర కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి గ్రామ స్థితిగతులు, సమస్యలపై ఆరా తీశారు. అనంతరం సీఐ తన సిబ్బందితో కలిసి గ్రామంలోని శివాలయంలో బస చేశారు.

విద్యార్థులకు పురస్కారాలు



విద్యార్థులకు నగదు పురస్కారాలు అందిస్తున్న పూర్వ విద్యార్థులు, ప్రిన్సిపాల్

ఉరవకొండ: స్థానిక ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు 1987–89 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు మంగళవారం ప్రిన్సిపాల్ మమత, సీనియర్ అధ్యాపకుడు ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో నగదు పురస్కారాలు అందించారు. దేవి (975), పూజిత (826), గణేష్ (826), మహేష్(905)లు ఒక్కొక్కరికి రూ.4,000 చొప్పున నగదు అందించారు. పూర్వ విద్యార్థులు భాస్కర్, శంకర్, మాధవి, శశికళ, నిస్వార్థ వెంకట్, విజయ్‌కుమార్, కృష్ణమోహన్, ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి హనుమప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన రక్షణ సువార్త ఉజ్జీవ సభలు



వాక్యాన్ని బోధిస్తున్న దైవజనుడు రాంబాబు

కంబదూరు: మండల కేంద్రంలోని సీఅండ్‌ఐజీ మిషన్ చర్చిలో మూడు రోజుల పాటు నిర్వహించే రక్షణ సువార్త ఉజ్జీవ సభల్లో భాగంగా మొదటి రోజు మంగళవారం సభలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య ప్రసంగీకులుగా రెవరెండ్ రాంబాబు, పాస్టర్ సువర్ణరాజు, పాస్టర్ ఎజ్రా పాల్గొని చుట్టు పక్కల ప్రాంతాల నుంచి వచ్చిన క్రైస్తవ సోదరులకు బైబిల్‌లోని ఆధ్యాత్మిక సందేశాన్ని బోధించారు. అంతకు ముందు క్వయర్ వారు ఆలపించిన క్రైస్తవ భక్తి గీతాలు ఆకట్టుకున్నాయి. పాస్టర్ జేమ్స్, సంఘ పెద్దలు ప్రభాకర్, జోషఫ్‌రెడ్డి, జోయెల్, విల్సన్, జయరాజు, కుమార్, బాబు, వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనార్టీ నాయకులు రవికుమార్, జోషఫ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ క్వార్టర్స్ పరిశీలన



శిథిలావస్థకు చేరిన పంచాయతీ క్వార్టర్స్‌ను పరిశీలిస్తున్న డీపీఓ, సర్పంచ్, ఈఓ

ఉరవకొండ: స్థానిక లత్తవరం రోడ్డు వద్ద ఉన్న మేజర్ పంచాయతీ క్వార్టర్స్‌తో పాటు మటన్ మార్కెట్‌ను మంగళవారం డీపీఓ ఎల్.ప్రభాకర్, ఎంపీపీ చందా చంద్రమ్మ, సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, ఈఓ గౌస్ సాహెబ్, జిల్లా పంచాయతీరాజ్ అధ్యక్షుడు బసవరాజు పరిశీలించారు. డీపీఓ మాట్లాడుతూ ఉరవకొండలో దాదాపు 2ఎకరాల పైగా విస్తీర్ణంలో ఉన్న పంచాయతీ క్వాటర్స్, మటన్ మార్కెట్‌ను పరిశీలించామన్నారు. శిథిలావస్థకు చేరిన పంచాయతీ క్వార్టర్స్ ధ్వంసం చేసి.. ఆ స్థానంలో పంచాయతీ కాంప్లెక్స్‌లు నిర్మిస్తామన్నారు. ఉరవకొండ క్లాక్‌టవర్ వద్ద రోడ్ల మీద కొనసాగుతున్న కూరగాయాల మార్కెట్‌ను కొత్త కాంప్లెక్స్‌లోకి మారుస్తామన్నారు. దీంతో పాటు మటన్, చికెన్, ఫిష్ మార్కెట్‌ను ప్రత్యేకంగా నిర్మిస్తామన్నారు. రాయంపల్లి రహదారిలో ఐమాక్స్ లైట్లను ఏర్పాటు చేస్తామన్నారు. ఎల్ఈడీ లైట్లకు సోలార్ సిస్టం ఏర్పాటు చేస్తామని, కవితా హోటల్ సర్కిల్‌లో పే అండ్ యూస్ తరహాలో మరుగుదొడ్ల ఏర్పాటుకు చర్యలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ సారథులు.. వలంటీర్లు



రాయదుర్గం: వలంటీర్‌ను సన్మానిస్తున్న ప్రభుత్వ విప్ కాపు, ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు, జిల్లా పార్టీ అధ్యక్షుడు పైలా



బొమ్మనహాళ్: వలంటీర్లకు పురస్కారాలు అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య

- 'వలంటీర్లకు వందనం' కార్యక్రమంలో విప్ కాపు, ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా

రాయదుర్గం/బొమ్మనహాళ్: ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సంక్షేమ సారథులు వలంటీర్లేనని రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి కొనియాడారు. రాయదుర్గం పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో మంగళవారం ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోరాళ్ల శిల్ప, కమీషనర్ దివాకర్‌రెడ్డితో కలిసి విప్ వలంటీర్లకు 'వందనం' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ కాపు మాట్లాడారు.. వలంటీర్ల సేవలు వెల్లకట్టలేనివన్నారు. వారికి కేటాయించిన ఇళ్లల్లో కుటుంబ సభ్యుల కంటే ఎక్కువగా మమేకమై ప్రభుత్వ సేవలు పారదర్శకంగా అందేలా కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర భవిష్యత్తు, పేదల సంక్షేమం దృష్ట్యా సీఎం జగన్ అమల్లోకి తెచ్చిన విద్య, వైద్యం, రైతు భరోసా, సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. టీడీపీ హయాంలో రాజ్యాంగేతర శక్తిగా ఎదిగిన జన్మభూమి కమిటీ సభ్యులు రాక్షసుల్లా వ్యవహరించారన్నారు. ఇల్లు కావాలన్నా.. పింఛన్ పొందాలన్నా, రేషన్ కార్డు ఇప్పించాలన్నా.. సబ్సిడీ రుణం అందుకోవాలన్నా పథకం ఏదైనా సరే ధరకట్టి లంచాలు వసూలు చేసిన నీచ చరిత్ర జన్మభూమి కమిటీలు, టీడీపీ నాయకులదని విమర్శించారు. ప్రస్తుతం వలంటీర్ వ్యవస్థతో ప్రజలకు మంచి జరుగుతుంటే చంద్రబాబు, ఎల్లో మీడియా కడుపుమంటతో దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మరో 30 ఏళ్ల పాటు ఈ రాష్ట్రానికి సీఎం జగన్ సేవలు అవసరమన్నారు.

జగన్ ఆశయసాధనకు కట్టుబడి పనిచేయాలి

వలంటీర్ల వ్యవస్థ పై సీఎం జగన్‌కు అపార నమ్మకం ఉందని, ఆయన ఆశయ సాధనకు కట్టుబడి వలంటీర్లంతా పనిచేయాలని ఏపీఐఐసీ చైర్మన్ అన్నారు. వలంటీర్లంతా సేవా దృక్పదంతో పని చేయాలన్నారు. అర్హత కలిగిన వారందరికీ సంక్షేమ పథకాలు అందించాలన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటై నాలుగేళ్లు ఈ రోజే పూర్తి కావడం, ఇదే రోజు వలంటీర్లకు సన్మానం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో వలంటీర్ల సంక్షేమానికి సీఎం జగన్ కృషి చేస్తారన్నారు. అనంతరం సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులకు ఎంపికైన వలంటీర్లను విప్, ఏపీఐఐసీ చైర్మెన్, పైలా, గౌని, మున్సిపల్ చైర్మెన్, కమిషనర్ ఆధ్వర్యంలో సన్మానించాచారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ శ్రీనివాస్‌యాదవ్, పార్టీ పట్టణ కన్వీనర్ ముస్తాక్, కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

- బొమ్మనహాళ్ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం మధ్యాహ్నం మండలంలోని 15 సచివాలయ పరిధిలో ప్రతిభకనబరచిన వలంటీర్లకు సేవావజ్ర, సేవా రత్న, సేవామిత్ర అవార్డులు అందజేసి ప్రశంసాపత్రం, మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య మాట్లాడుతూ సచివాలయం, వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారుల ఇంటి ముంగిటలకే అందుతున్నాయన్నారు. నవరత్నాల ద్వారా ఒక్కో ఇంటికి నాలుగేళ్ల కాలంలో రూ. లక్ష నుంచి రూ. 10 లక్షల వరకు లబ్ధి చేకూరిందన్నారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్లు , స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించి మన్ననలు పొందాలన్నారు. ముఖ్యమంత్రి సచివాలయ వ్యవస్థ, వలంటీర్ల వ్యవస్థను రెండు కళ్లుగా భావిస్తున్నారని, సీఎంకు వలంటీర్ల పట్ల ఎనలేని విశ్వాసముందని, వచ్చే ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టేలా కృషి చేయాలన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలు టీడీపీకి చివరి ఎన్నికలని, నయవంచక టీడీపీని భూస్థాపితం చేసేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని విప్ అన్నారు. టీడీపీ నాయకుల ఎన్నికల వాగ్దానాలు, హామీలు నమ్మవద్దని , గతంలో వారు అధికారంలో ఉన్న సమయంలో ఆ పథకాలు ఎందుకు అమలు చేయలేదని నిలదీయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ షకీలాబేగం, తహసీల్దార్ శ్రీనివాసులు, ఈఓపీఆర్‌డీ విజయమ్మ, వైఎస్సార్‌సీపీ నేత చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రమేష్, కోఆప్షన్ మెంబర్ మాబుసాబ్, సర్పంచ్‌లు యోగేశ్వరరెడ్డి, పరమేశ్వర, తిప్పేస్వామి, వన్నల్లి రామాంజనేయులు, జయరామ్‌రెడ్డి, కోటేశ్వరెడ్డి, వీరన్నగౌడ్, ఎంపీటీసీలు యువరాజ్‌స్వామి, చిక్కణ్ణ, నాయకులు జి. నాయుడు, నబీసాబ్, బడిగే వన్నూరుస్వామి, నాగరాజు, సుధాకర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగనన్నకు అండగా ఉంటాం



బెళుగుప్ప: సన్మానం అందుకున్న వలంటీర్లతో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



కూడేరు: సేవారత్న అవార్డు అందుకున్న వలంటీర్లతో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి

- మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి ఎదుట వలంటీర్ల ఆనందం
- ఘనంగా సన్మానం

బెళుగుప్ప/కూడేరు: ప్రజాసేవ చేసే భాగ్యం కల్పించి గౌరవ వేతనంతో సమాజంలో గుర్తింపునిచ్చి ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించే వారధులుగా నియమించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉంటామని వలంటీర్లు ఆనందం వ్యక్తం చేశారు. మంగళవారం బెళుగుప్పలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పెద్దన్న అధ్యక్షతన ఎంపీడీఓ యాదవేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన వలంటీర్లకు వందనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ నవరత్న పథకాలను గ్రామ సచివాలయ వ్యవస్థతో వారి గడపల వద్దకే వలంటీర్ల ద్వారా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి అండగా ఉండి మరో మారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎంను చేసుకుందామన్నారు. అనంతరం మండలంలోని కాలువపల్లికి చెందిన వలంటీర్ ప్రభావతికి సేవా వజ్ర అవార్డు, ఎర్రగుడి గ్రామ వేదవతి, గంగవరం లక్ష్మీదేవి, కాలువపల్లి సాయి మనోజ్, గుండ్లపల్లి గీత, శీర్పి సోమశేఖర్‌కు సేవా రత్న అవార్డు, 188 మందికి సేవా మిత్ర అవార్డులతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప, పార్టీ బీసీసెల్ జిల్లా అధ్యక్షులు వీరన్న, జెడ్పీటీసీ సభ్యురాలు మమత, నాయకులు త్రిలోక్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పుష్పావతి, తహసీల్దార్ ఈశ్వరయ్యశెట్టి, ఎస్ఐ రామకృష్ణయ్య, పార్టీ మండల కన్వీనర్ శ్రీనివాస్, మార్కెట్‌యార్డు మాజీ ఉపాధ్యక్షులు పాటిల్ నాగిరెడ్డి, ఏపీఎం ఆంజనేయులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

- కూడేరులోని షిర్డీసాయి బాబా ఆలయ ఆవరణలో ఎంపీపీ నారాయణరెడ్డి అధ్యక్షతన ' వలంటీర్లకు వందనం' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ వలంటీర్లు లబ్ధిదారుల ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందజేస్తూ ప్రభుత్వం, ప్రజలకు వారధులుగా నిలిచారన్నారు. కేటాయించిన 50 కుటుంబాల్లో ఒకరిగా కలసి పోయి ప్రజాసేవ చేస్తు ప్రభుత్వానికి మంచి పేరు తెస్తున్న వలంటీర్లందరికీ వందనాలన్నారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు మేలు జరిగి , ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంటే ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక పోతున్నాయని మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి వస్తే వలంటీర్ వ్యవస్థను తొలగిస్తానని చెబుతున్న చంద్రబాబుకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అనంతరం సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మండలంలో 205 మంది వలంటీర్లు ఉండగా అందులో ఫి.నారాయణపురానికి చెందిన మహదేవమ్మ, చోళసముద్రానికి చెందిన శివరుద్ర, కూడేరుకు చెందిన కె.ఎర్రిస్వామి, తిమ్మాపురానికి చెందిన అక్కులప్ప, సరోజమ్మకు సేవా రత్న పురస్కారాలు , మిగిలిన 200 మందికి సేవా మిత్ర పురస్కారాలతో ఆయన సత్కరించారు. కార్యక్రమంలో బెస్త కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రమణ, వైస్ ఎంపీపీలు దేవా, సుబ్బమ్మ, సచివాలయాల మండల కన్వీనర్ దేవేంద్ర, వైఎస్సార్ సీపీ నేతలు తుప్పటి హరీష్, రామచంద్రా రెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ గంగాధర్, సర్పంచులు ఓబళమ్మ, నాగమ్మ, ఎంపీటీసీ సభ్యుడు రమేష్, ఎంపీడీఓ ఎంకే బాషా,డిప్యూటీ తహసీల్దార్ విశ్వనాథ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

5018 మంది విద్యార్థులకు జగనన్న విద్యాకానుక

బెళుగుప్ప: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 5,018 మంది విద్యార్థులకు జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని ఎంఈఓ మల్లారెడ్డి, ఎంపీపీ పెద్దన్న అన్నారు . మండలంలోని ఎమ్మార్సీకి చేరిన విద్యాకానుక కిట్లను మంగళవారం మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి చేతుల మీదుగా ఎంపీపీ, ఎంఈఓలతో కలసి ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించి ముఖ్యమంత్రి వైస జగన్‌మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థలోనే మార్పు తీసుకువచ్చారని కొనియాడారు. కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, జెడ్పీటీసీ సభ్యురాలు మమత, నాయకులు త్రిలోక్‌రెడ్డి, బెళుగుప్ప సహకార సంఘ అధ్యక్షుడు శివలింగప్ప, పార్టీ మండల కన్వీనర్ శ్రీనివాస్, మార్కెట్‌యార్డు మాజీ ఉపాధ్యక్షుడు పాటిల్ నాగిరెడ్డి, సర్పంచ్‌లు ఎండీ పెద్దన్న , రామిరెడ్డి, రమేష్, సాలిబాయి, ఎంపీటీసీలు ప్రసాద్, ఈశ్వర్, వెంకటరెడ్డి, పాతన్న, పురుషోత్తంరాజు, గాంగ్యానాయక్, ఆనంద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బూదగవిలో కంజ్యూమర్ కమిషన్ ప్రెసిడెంట్



సూర్యనారాయణస్వామిని దర్శించుకున్న శ్రీలత

ఉరవకొండ రూరల్: మండలంలోని బూదగవి గ్రామంలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సూర్యనారాయణస్వామి దేవాలయాన్ని మంగళవారం జిల్లా కంజ్యూమర్ కమిషన్ ప్రసిడెంట్ ఎం. శ్రీలత దర్శించుకున్నారు. ఆమెకు అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేకపూజలు, అర్చనలు నిర్వహించారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

రాయదుర్గం రూరల్: మండలంలోని వేపరాల గ్రామంలో బుధవారం ఉదయం 7 గంటల నుంచి మూడోరోజు గడప గడపకూ మన ప్రభుత్వం కొనసాగుతుందని ఎంపీడీఓ కొండయ్య తెలిపారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి నేతృత్వంలో జరిగే ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీశ్రేణులు హాజరు కావాలని ఆయన కోరారు.

బొమ్మనహాళ్: బొమ్మనహాళ్ మండలంలోని కల్లుదేవనహళ్లిలో బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్టు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె. ఈశ్వరరెడ్డి మంగళవారం తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీ, జెడ్పీటీసీ, అధికారులు, పార్టీ నాయకులు హాజరు కావాలన్నారు.

టీడీపీలో ఆధిపత్య పోరు

కంబదూరు: కళ్యాణదుర్గం నియోజకవర్గంలో టీడీపీ నాయకుల అధిపత్యపోరు తారస్థాయికి చేరుకుంది. ఒక వర్గం కార్యక్రమాన్ని చేపడితే మరో వర్గం కూడా పోటీగా కార్యక్రమాలకు పిలుపునిస్తున్నారు.దీంతో టీడీపీ ద్వితీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు ఎవరి కార్యక్రమానికి వెళ్లాలో దిక్కుతోచక ఆయోమయానికి గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ చేపట్టిన ఇదేం ఖర్మ కార్యక్రమం మంగళవారం మండల కేంద్రంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉమమహేశ్వర్ నాయుడు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో చేపట్టాడు. అతడికి వ్యతిరేకంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి వర్గం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టిం. ఇలా అయితే టీడీపీ ఓడిపోవడం గ్యారంటీ అని ఆ పార్టీ నాయకులే బాహాటంగా చర్చించుకోవడం విశేషం.

సంక్షిప్త సమాచారం

నేటి నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

రాయదుర్గంటౌన్: ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు బుధవారం నుంచి ఈ నెల 30వ తేదీ వరకు జరగనున్నాయి. పట్టణంలోని మోడల్ స్కూల్, కణేకల్లు రోడ్డులోని జూనియర్ కళాశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే అన్ని ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. రోజూ ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల దాకా ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మురళి తెలిపారు.

29 నుంచి పాలిసెట్ కౌన్సిలింగ్

కళ్యాణదుర్గం: పాలిసెట్–2023 కౌన్సిలింగ్ ప్రక్రియ ఈనెల 29 నుంచి మొదలవుతుందని ప్రిన్సిపాల్ వైఎస్ శ్రీధర్ కుమార్ తెలిపారు. స్థానిక కళాశాలలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పాలిసెట్‌లో ర్యాంకులు పొందిన విద్యార్థులు ఈనెల 25 నుంచి జూన్ 1 వరకూ ఆన్‌లైన్‌లో కౌన్సెలింగ్ రుసుం చెల్లించాలన్నారు. ఓసీ/బీసీ విద్యార్థులు రూ.700, ఎస్సీ/ఎస్టీ విద్యార్థులు రూ.250 చెల్లించాలన్నారు. స్థానిక కళాశాలలో హెల్ప్‌లైన్ సెంటర్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఈనెల 29 నుంచి జూన్ 5 వరకూ ర్యాంకుల వారీగా కౌన్సిలింగ్ ఉంటుందన్నారు. ఆప్షన్లు మార్చుకోవడానికి జూన్ 1 నుంచి 7 వరకూ గడువు ఉంటుందన్నారు. జూన్ 9న కళాశాలలో సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. ఆప్షన్లు ఇచ్చుకునేందుకు విద్యార్థులకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల(బోరంపల్లి)లో ప్రత్యేక హెల్ప్‌లైన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

బాల్య వివాహాల నివారణపై అవగాహన

శెట్టూరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ గంగావతి అధ్యక్షతన బాల్య వివాహాల నివారణపై మంగళవారం అవగాహన సమావేశం నిర్వహించారు. సీడీపీఓ వనజ అక్కమ్మ మాట్లాడుతూ బాల్యవివాహాలు నివారించేందుకు అన్ని శాఖల అధికారులు సమర్థవంతంగా పనిచేయాలన్నారు. బాల్య వివాహాలు అరికట్టడం కోసం గ్రామ , మండల స్థాయి నుంచి కమిటీలు వేయాలన్నారు. సచివాలయ ఉద్యోగులు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఫణికుమార్, ఎంపీపీ లక్ష్మీదేవి, ఎస్ఐ యువరాజ్, మెడికల్ ఆఫీసర్ వేణు కార్తికేయ, నాయకులు సోమనాథరెడ్డి, వైస్ ఎంపీపీ కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

పాత బస్టాండ్ వద్ద ఉద్రిక్తత

కళ్యాణదుర్గం: పట్టణంలోని పాతబస్టాండ్ సమీపంలో మంగళవారం ఉద్రిక్తత చోటు చేసుకుంది. బస్టాండ్‌కు ఆనుకుని సంపత్‌కుమార్ అనే అధ్యాపకుడు తన స్థలంలో అక్రమంగా ఏర్పాటు చేసుకున్న బంకులను తొలగించాలని ఇటీవల హైకోర్టును ఆశ్రయించాడు. దీంతో హైకోర్టు సంపత్‌కుమార్‌కు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. మున్సిపల్ కమిషనర్ వెంకటేశులు, టౌన్ ప్లానింగ్ అధికారిణి అలివేలమ్మ, తమ సిబ్బందితో కలసి బంకులు తొలగించేందుకు సిద్ధమవగా బంకుల యజమానులు అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. పట్టణ సీఐ తేజమూర్తి తన సిబ్బందితో కలసి సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితి సమీక్షించారు. మరోసారి దేవదాయ శాఖ అధికారుల సమక్షంలో ఆక్రమణలను తొలగిస్తామని మున్సిపల్ అధికారులు వెనుతిరగడంతో వివాదం సద్దుమణిగింది.

వాహనం ఢీకొని గొర్రె మృతి

ఉరవకొండ: మండలంలోని కోనాపురం గ్రామ సమీపంలో సబ్ స్టేషన్ వద్ద సోమవారం అర్ధరాత్రి బళ్లారి నుంచి వస్తున్న బొలెరో వాహనం గొర్రెల మందపై దూసుకెళ్లడంతో ఓ గొర్రె మృతిచెందింది. మరో ఐదు గొర్రెలు గాయపడ్డాయి. వివారాలు.. తూముచెర్ల గ్రామానికి చెందిన గోపాల్ తన 60 గొర్రెలను పెన్నహోబిళం సమీపంలో మేపడానికి తీసుకొచ్చాడు. అర్ధరాత్రి గొర్రెలను రోడ్డు దాటిస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా అటుగా వెళుతున్న కురుబ కార్పొరేషన్ చైర్మన్ కోటి బాబు వెంటనే గొర్రెల కాపరికి ధైర్యం చెప్పి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకోని విచారణ చేపట్టారు.బాధితుడికి న్యాయం చేయాలని పోలీసులను కోరారు. కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, కురుబ సంఘం నేతలు వళికేరి రమేష్, వళికెరి మల్లికార్జున పాల్గొన్నారు.

ప్రతి ఇంటా సంక్షేమ కాంతులు



కళ్యాణదుర్గం: సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేస్తున్న మంత్రి కేవీ ఉషశ్రీచరణ్



రాయదుర్గం రూరల్: లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

- 'గడప గడపకూ మన ప్రభుత్వం' లో మంత్రి కేవీ ఉషశ్రీచరణ్, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి

కళ్యాణదుర్గం: రాష్ట్రంలో ప్రతి ఇంటా సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి కేవీ ఉషశ్రీచరణ్ అన్నారు. కళ్యాణదుర్గం మండలంలోని బాల వెంకటాపురం లో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిపై ఆరా తీశారు. ప్రతి ఇంట్లో సంక్షేమ పథకాలను అందుతున్నాయని పలువురు మహిళలు మంత్రితో సంతోషం వెల్లబుచ్చారు. మంత్రి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సచివాలయ వ్యవస్థ, ఆర్‌బీకేల నిర్వహణ దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు. అన్ని రాష్ట్రాలు ఏపీ వైపు చూసేలా సీఎం జగన్ పాలన సాగిస్తున్నారన్నారు. కులమతాలకు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజా సంక్షేమ పాలన సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బొమ్మన్న, సచివాలయాల కన్వీనర్ భట్టువానిపల్లి అంజి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ రామ్మోహన్, సర్పంచులు సోమశేఖర్, బాపూజీ, ఎంపీటీసీ ధనుంజయ, నాయకులు భాస్కర్‌రెడ్డి, నాగరాజు, శీనప్ప, వలి, మల్లేశు, జిలాన్, సర్దార్, ఇమాంవలి, నిజాంవలి, రవూఫ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుల మాటలు నమ్మొద్దు

రాయదుర్గం రూరల్/బొమ్మనహాళ్: తిరస్కరింపబడిన దింపుడు కళ్లెం పార్టీ (టీడీపీ) నాయకుల మోసపూరిత మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి అన్నారు. రాయదుర్గం మండలంలోని వేపరాల గ్రామంలో సర్పంచ్ నసీమాబేగం, ఎంపీటీసీ మదీనా, కో ఆప్షన్ సభ్యుడు దిలావర్‌బాషాతో కలసి ఆయన మంగళవారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విప్ ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేశారు. మరిన్ని సంక్షేమ పథకాలతో ఆర్థిక సాధికారత సాధించాలంటే సీఎం వైఎస్ జగన్‌ను మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రహిమాన్, నాగేంద్ర, వెంకటేశ్వర స్వామి, యు.లింగారెడ్డి, గంగన్న, నాగరాజు, మాజీ సర్పంచ్ శంకర్ , స్టార్ డీలర్ వెంకటస్వామి, రామన్న, మారెన్న, సచివాలయాల కన్వీనర్ ధనుంజయ, ఎంపీడీఓ కొండయ్య, పీఆర్ జేఈ మునయ్య, పంచాయితీ కార్యదర్శి భీమేష్ , వెలుగు సీసీ రామకృష్ణ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

- బొమ్మనహాళ్ మండలంలోని ఉంతకల్లు గ్రామంలో మంగళవారం ఉదయం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతి ఇంటికీ వెళ్లి గత నాలుగేళ్లలో ప్రభుత్వం పథకాల రూపంలో చేకూరిన లబ్ధిని వివరించారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉందన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం ఖాయమన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రమేష్, సర్పంచ్‌లు ముక్కన్న, ఎంపీటీసీ రమేష్, నాయకులు రామాంజనేయరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, పెద్దిరెడ్డి, సూర్యప్రతాప్‌రెడ్డి, డాక్టర్ బసప్ప, లోకేష్, యోగేశ్వరరెడ్డి, పయ్యావుల సత్యన్న, పరమేశ్వర, జయరామ్‌రెడ్డి, జి. నాయుడు, బసవరాజు, వన్నూరుస్వామి, తిప్పేస్వామి, రాముడు తదితరులు పాల్గొన్నారు.

27న 'వలంటీర్లకు వందనం'

రాయదుర్గం రూరల్: మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 27న వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ కొండయ్య మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని 19 గ్రామ పంచాయతీల పరిధిలోని 14 గ్రామ సచివాలయాల్లో 195 మంది వలంటీర్లు సేవలందిస్తున్నారన్నారు. వారి సేవలను గుర్తించిన ప్రభుత్వం సేవా మిత్ర, సేవా రత్న , సేవా వజ్రతో సత్కరించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని వలంటీర్లందరూ హాజరు కావాలన్నారు.

నేడు మంత్రి పర్యటన

కళ్యాణదుర్గం: మండలంలోని కదదరకుంట, పింజిరి కొట్టాల గ్రామాలలో బుధవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు జెడ్పీటీసీ సభ్యుడు బొమ్మన్న, ఎంపీపీ మారుతమ్మ, రూరల్ మండల సచివాలయాల కన్వీనర్ భట్టువానిపల్లి అంజి తెలిపారు. ఈ మేరకు మంగళవారం వారు ఓ ప్రకటన విడుదల చేశారు. ఉదయం 6.30 గంటలకు కార్యక్రమం ఉంటుందన్నారు. పార్టీ నాయకులు, సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు, కార్యకర్తలు, డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తప్పక హాజరు కావాలని వారు సూచించారు. అలాగే 9 గంటలకు కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రభుత్వాస్పత్రిలో నూతన ఆపరేషన్ థియేటర్, మినరల్ వాటర్ ప్లాంట్‌లను మంత్రి ప్రారంభించనున్నారు. సాయంత్రం 4 గంటలకు కళ్యాణదుర్గం మండలంలోని తిమ్మసముద్రం గ్రామంలో జరిగే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారని వారు తెలిపారు.

సమన్వయంతోనే సమస్యల పరిష్కారం

బెళుగుప్ప: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంపీపీ పెద్దన్న సూచించారు. మంగళవారం బెళుగుప్ప ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణులకు సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. సచివాలయాలను ఎంపీడీఓ ఇతర అధికారులు తనిఖీ చేస్తూ ఉండాలన్నారు. అనంతరం గత సమావేశంలో సభ్యులు అధికారుల దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను ఎన్ని పరిష్కరించారో వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ యాదవేంద్ర, తహసీల్దార్ ఈశ్వరయ్య, మండల కన్వీనర్ శ్రీనివాసులు, జెడ్పీటీసీ మమత త్రిలోక్‌రెడ్డి, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ రామాంజనేయులు, సింగల్‌విండో డైరెక్టర్లు శివలింగప్ప, వైస్ ఎంపీపీ పుష్పావతి, ఎస్ఐ రామకృష్ణయ్య, ఏఓ పృథ్వీసాగర్, హార్టికల్చర్ అధికారి ధనంజయ, ఏపీఓ కృష్ణమూర్తి, విద్యుత్ శాఖ ఏఈ గంగాధర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

శుభకార్యం

బెళుగుప్ప: మండల కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి కల్యాణ మంటపంలో మంగళవారం జరిగిన వివాహ వేడుకలో మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి వై.మధుసూదన్‌రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు. మార్కెట్‌యార్డు మాజీ ఉపాధ్యక్షుడు పాటిల్ నాగిరెడ్డి సోదరుడు మనోహర్‌రెడ్డి కుమారుడు వంశీకృష్ణ– రసజ్ఞలను వారు ఆశీర్వదించారు.